
గురువులు

జీవిత చరిత్ర

ద్రోణాచార్యులు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2040100047107

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ద్రోణాచార్యులు

రచన:

డాక్టర్ కె. ఎస్. రామమూర్తి

ప్రధానసంపాదకుడు:

డాక్టర్ ఎస్. బి. రఘునాథాచార్య

ప్రచురణ:

శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, ఐ. ఏ. ఎస్.,

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

1983

ముందుమాట

ఒకతోట అందంగా కనులకు విందుచేయాలంటే, ముందు అందులోని పూలమొక్కల్ని చక్కగా పెంచాలి. సమాజం సుందరంగా రూపొందాలంటే భావిభారతపౌరులైన బాలలు సంస్కారంతో పెరగాలి. మనసంస్కృతి గొప్పదనం వారికి తెలియనంతకాలం వారెన్ని విద్యలు సాధించినా ప్రయోజనం శూన్యం. "మహాపురుషులు మహాపతివ్రతలు మనజాతికెందుకు గర్వకారణమైనారు? వారినుంచి మనం ఏ ఆదర్శాన్ని నేర్చుకోవాలి? అనే విషయాన్ని వారి కథను చెబుతూ మన చిన్నారి బాబులకు, పాపలకు చెప్పగలిగితే వారికి మనమెంతో సంస్కృతీసంపదనిచ్చిన వారమౌతాం. అలా సంస్కారంతో పెరిగిన బాలలు, తమ జీవితంలో ఎంతో మంచిని పెంచుకొని ఈ సమాజానికి ప్రేమను పంచుతారు. ఉత్తమ పౌరులై వారి కుటుంబానికేకాక, ఈ దేశానికిగూడ పేరు ప్రతిష్ఠలను సంపాదిస్తారు.

తిరుమల తిరుపతిదేవస్థానం, ఇలాంటి ఉద్దేశ్యంతోనే ఈ "శ్రీనివాస బాలభారతి" అనే పుస్తకమాలను, చిన్నపిల్లలకోసం

ప్రకటిస్తున్నది. దీన్ని బాలభారతి అని పిలిచినా పెద్దవాళ్లకు గూడ ఎంతో విజ్ఞానాన్నందిస్తూ ఇది ప్రతికుటుంబాన్నీ ఆకర్షిస్తున్నది. చక్కని ఆదర్శం కలిగి, చరిత్రప్రసిద్ధి పొందిన మహాపురుషుల, మహాపతివ్రతల కథలు ఇందులో చిన్న చిన్న వాక్యాల్లో చెప్పడం జరుగుతుంది. ఈ బాలసాహిత్యాన్ని చిన్నారిపాపలు బాగా చదివి ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాను.

ఈ బాలసాహిత్యప్రణాళికను చక్కగా రూపొందించి, మంచి రచనలను తయారుచేయించి, అందరికీ అందుబాటులో ఉండేటట్లు సంపాదించిన డాక్టర్ ఎస్. బి. రఘునాథాచార్య (కో-ఆర్డినేటర్, పబ్లికేషన్స్, టి. టి. డి.) గారికి నా అభినందనలు, ఈ ప్రణాళికలో ఎందరో రచయితలు కళాకారులు సహకరిస్తున్నారు; వారందరికి నా ధన్యవాదాలు.

శ్రావణపూర్ణిమ
23—8—83

జి. కుమారస్వామిరెడ్డి, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

స్వాగతం!!

శ్రీనివాసదయోద్భూతా బాలానాం స్ఫూర్తిదాయినీ ।
భారతీ జయతాల్లోకే భారతీయగుణోజ్జ్వలా ॥

ఖండ ఖండాంతరాల్లో నాగరికత కన్నువిప్పేనాటికే సభ్యతకు సంస్కారానికి, నైతిక — ధార్మికాదర్శాలకు పేరు పడ్డది మన భరతఖండం. ఈ గడ్డపై పుట్టిన ప్రతిమానవుడు అధర్మాన్ని ఎదిరిస్తూ, ధర్మాచరణంలో తన జీవితాన్ని పండించుకొని, మాధవాభిముఖంగా నడచి మహనీయకీర్తి నార్జించినవాడే. అలాంటి మహాత్ముల సన్నిధి మన సుఖసంతోషాలకు పెన్నిధి. కనీసం వారి జీవితాదర్శాలు మనస్సుల్లో మెదిలితే వాటి ప్రభావం మనమీద ఎంతో ఉంటుంది. 'నేను భారతీయుణ్ణి' 'ఇది తరతరాలనుంచి వస్తున్న నా సంప్రదాయం' 'ఇది నా కర్తవ్యం' అని ప్రతిబాలుడు బాలిక ఈ దేశ సేవకు తనను అంకితం చేసుకొంటారు.

నిజానికి ఈ దేశంలో ఎందరో మహానుభావులు మహాపురుషులు, మహాపతివ్రతలు, మహావీరులు పుట్టి, పెరిగి, చక్కని

సంస్కృతికి పునాదులు వేశారు. స్వచ్ఛమైన జీవనవాహినిని మన దాకా ప్రవహింపచేశారు. అహా! మనమెంత అదృష్టవంతులం! మనవెనుక ఎంత ఉదాత్తమైన చరిత్ర ఉంది. ఆ పుణ్యపురుషులు మహాసాధ్వులు ఇక్కడ పుట్టకపోతే మనదిగా మనం చెప్పుకొనే మహత్తరమైన ఈ సంస్కృతి, సభ్యత మనకెలా సంక్రమించేవి? వాళ్లను అర్థంచేసుకోవడం, వాళ్ల చరిత్ర మననంచేసుకోవడం వారి ఆదర్శాలు స్మరించడంకూడ మనకు గొప్ప విజ్ఞానాన్నందించే విద్యాభ్యాసం. అది ముందు ముందు మనజాతి జీవనప్రవాహంలో కొన్ని ఏండ్లదాకా చెక్కుచెదరని స్ఫూర్తిసౌరభాలను విరజిమ్ము తుంది. అందుకే శ్రీనివాసబాలభారతి ఉదయించింది. ఎందరో మహానుభావుల్ని మీ ముందుంచుతోంది. ఇక మీదే ఆలస్యం.

బాలలూ! రండి! రండి!

విందుమనస్సుతో మీ కిదే మా స్వాగతం

శ్రావణపూర్ణిమ
23–8–1983

ఎస్. బి. రఘునాథాచార్య
ప్రధానసంపాదకుడు

'దారిద్ర్యమా దుర్భరంగా ఉంది. అసలే చిన్ననాటి స్నేహితుడు; రమ్మని ఎప్పుడో ఆహ్వానించాడు కూడా. అవస్థల్లో ఆమాత్రం ఆదుకోకపోతాడా!' అని అతడు రాజదర్శనానికి వెళ్లాడు. ఆరాజు బాల్యస్నేహాన్ని లెక్కచెయ్యకుండా 'నావంటి మహారాజుకు నీలాంటి పేదబాపనితోనా స్నేహం? ఛీ! ఛీ! వెళ్లిపో!' అని రాజ్యమదాంధకారంతో కన్నుమిన్ను గానక కసరికొట్టాడు. అవమానాన్ని కొన్నాళ్లు దిగమింగుకొని అతడు తనంతవాడైన తన శిష్యుణ్ణి ఆరాజుపై ప్రయోగించాడు. అఖండుడైన శిష్యుడారాజును పెడరెక్కలు విరిచి రథానికి కట్టి తెచ్చి ఆచార్యుని పాదాలపై పడేసి గురుదక్షిణను సమర్పించుకొన్నాడు.


ఆయనెవరో తెలుసా?

ధనుర్విద్యలో అందెవేసిన చేయి, పరశురాముని ప్రియశిష్యుడు, కౌరవపాండవులకు సకలాస్త్రవిద్యలనుపదేశించిన గురువు, ద్రోణాచార్యులు. ద్రుపదుణ్ణి ఆచార్యుని పాదాలపై పడేసి గురుదక్షిణ సమర్పించుకొన్న ప్రియశిష్యుడు అర్జునుడు.

మహాభారతయుద్ధంలో భీష్ముని తరువాత సర్వసేనాధిపత్యాన్ని నిర్వహించి ఎన్నో వ్యూహాలను పన్ని పాండవసైన్యాన్ని గడగడలాడించిన గండరగండడీ ద్రోణాచార్యుడు.

గురువుకు తగిన శిష్యుడై, తనకు తగ్గని శిష్యులను తయారుచేసి, ఉత్తముడైన ఆచార్యుడై, తన గురువులాగానే "ఇదం బ్రాహ్మమిదం క్షాత్రమ్" అని పట్టుదలకు శౌర్యధైర్య పరాక్రమాలకు ఆదర్శంగా నిలచిన ద్రోణాచార్యులకథ మన కెంతో స్ఫూర్తినిస్తున్నది. చదువుకుందామా! మరి.

— ప్రధానసంపాదకుడు.



ద్రోణాచార్యులు

కురువృద్ధులలో పేరెన్నికగాంచిన వారిలో ద్రోణాచార్యులొకరు. ఇతని తండ్రి భరద్వాజముని. ఈ భరద్వాజునిచేత ఇతడు ద్రోణం(బాల్చి) లో పెంచబడటం చేత ఇతనికి ద్రోణుడని పేరు వచ్చింది.

ద్రోణ-ద్రుపదుల విద్యాభ్యాసం:

పుణ్యమూర్తి అయిన భరద్వాజమునికి పృషతుడు అనే స్నేహితుడున్నాడు. ఇతడు పాంచాలదేశానికి రాజు. ఒకప్పుడు తపస్సుచేస్తూ ఇతడు సమీపంలో పూలుకోస్తున్న మేనకను చూశాడు. వెంటనే రేతఃస్ఖలనం అయింది. దాంట్లోనుండి ఒక బాలుడు పుట్టాడు. అతడే ద్రుపదుడు. ఇతడికి యజ్ఞసేనుడని కూడ పేరు. పృషతుడు ఆ కొడుకును ఇంటికి తీసికొనివెళ్ళకుండా స్నేహితుడైన భరద్వాజమహామునికే అప్పచెప్పి విద్యాభ్యాసం చేయించాడు. భరద్వాజుడు తన కొడుకైన ద్రోణునికీ, స్నేహితుని కుమారుడైన ద్రుపదునికి వేదాలు విలువిద్య బాగా నేర్పించాడు. కొన్నాళ్ళకు పృషతుడు చని

పోయినందువల్ల ద్రుపదుడు పాంచాలదేశానికి రాజుగా అభిషిక్తుడయ్యాడు. పాంచాలదేశానికి వెడుతూ స్నేహితుడు సహపాఠి అయిన ద్రోణుని తనదేశానికి రావలసిందిగా పదే పదే చెప్పాడు.

అశ్వత్థామ పుట్టాడు:

ద్రుపదుడు వెళ్లిపోయిన తరువాత ద్రోణుడు అగ్నివేశుడనే మహాముని దగ్గర ధనుర్విద్యను అభ్యసించాడు. అతని కృపవల్ల ఆగ్నేయాస్త్రం మొదలైన దివ్యాస్త్రాలను సంపాదించాడు. అతనిచదువు కొంతపూర్తి అయింది.అందువల్ల తండ్రి అతనిని వివాహం చేసుకోమని చెప్పాడు. తండ్రిఆదేశం ప్రకారం ద్రోణుడు కృపాచార్యుల చెల్లెలైన కృపిని పెళ్లిచేసికొన్నాడు. అతనికి అశ్వత్థామ అనే కుమారుడు జన్మించాడు.

ఈ రెంటిలో ఏం కావాలి?

ద్రోణుడు దరిద్రుడు. అందుచేత కుటుంబపోషణకోసం ధనాన్ని సంపాదించాలని అనుకున్నాడు. జమదగ్ని కుమారుడైన పరశురాముడు బ్రాహ్మణులకు ఎడతెగకుండ ధనాన్ని దానం చేస్తున్నాడని విన్నాడు. వెంటనే మహేంద్ర

పర్వతంపైన తపస్సు చేసుకొంటున్న పరశురాముడి దగ్గరకు వెళ్ళాడు. సచ్చరిత్రుడైన పరశురాముడు ద్రోణుని చూసి వచ్చిన పని ఏమిటని అడిగాడు. దానికి జవాబుగా ద్రోణుడు తన బీదరికాన్ని చెప్పుకొని ధనాభిలాష విన్నవించు కున్నాడు. ఇతనికోరిక విన్న పరశురాముడు కొంచెం ఖిన్నుడై అంతకు ముందే తన దగ్గరనున్న ధనాన్నంతా బ్రాహ్మణులకు, మిగిలిన ఈభూమినంతా కశ్యపమహామునికి దానం చేశానని చెప్పాడు. కాని ఇంకా తన శరీరం, ధనుర్విద్య మిగిలి ఉన్నాయి కాబట్టి ఈ రెంటిలో ద్రోణునికి కావలసింది ఏదో కోరుకోమన్నాడు. అప్పుడు ద్రోణుడు కొంచెం ఆలోచించి తనకు ధనుర్విద్య ప్రసాదించమన్నాడు. ధనుర్విద్యలో అద్వితీయుడైన పరశురాముడు తనవిద్యను పూర్తిగా ద్రోణు నికి చెప్పాడు. ద్రోణుడు పరశురాముని దగ్గర ఎన్నో దివ్యా స్త్రాలు, వాటిని ప్రయోగించటంలో గల రహస్యాలు, వాటికి సంబంధించిన మంత్రాలు, వాటి ప్రయోగోపసంహారాలు మొదలైనవి సంపూర్ణంగా నేర్చుకొని విద్యాభ్యాసం పూర్తి చేశాడు.


CHAYA

అహం దెబ్బతిన్నది:

పరశురాముని దగ్గర సకలాస్త్రవిద్యలు నేర్చుకొన్న తరువాత ద్రోణుడు తన బాల్యమిత్రుడైన ద్రుపదుని దగ్గరికి ధనం కోసం వెళ్లాడు. ద్రుపదుడు పాంచాలదేశానికి రాజుగా సకలైశ్వర్యాలతో తులతూగుతున్నాడు. ద్రోణుడేమో దారిద్ర్యంలో పరాకాష్ఠననుభవిస్తున్నాడు. ద్రోణుడు ద్రుపదుని దర్శించి తమ బాల్యస్నేహాన్ని జ్ఞాపకం చేశాడు. కాని ద్రుపదుడు ఈవిషయాన్ని పట్టించుకోకుండా, తను మహారాజునని, తనవంటి రాజులకు ద్రోణునివంటి బీదబ్రాహ్మణులతో సఖ్యం అసంభవమని చెప్పి ద్రోణుని వెళ్లిపొమ్మన్నాడు. ద్రోణునికి కోపం వచ్చింది. చేసేది ఏమిలేక బరువైన హృదయంతో, తనకుజరిగిన అవమానాన్ని తల్చుకుంటూ కలతపడ్డ మనస్సుతో భార్యాపుత్రులతో హస్తినాపురానికి బయలుదేరాడు.

బంతి నూతిలో పడింది:

హస్తినాపురానికి వెలుపల పెద్ద మైదానం ఉంది. ఆ మైదానంలో సాధారణంగా కురువంశానికి సంబంధించిన రాజకుమారులందరు ఆడుకుంటారు. ఆ విధంగానే ఆనాడు కూడ

కౌరవులు పాండవులు బంతితో ఆడుకుంటున్నారు. ఆటమధ్యలో బంగారు రంగులో ఉన్న ఆ బంతి అక్కడికి దగ్గరగా ఉన్న నూతిలో పడింది. ఈ రాజకుమారుల దగ్గర ఆ బంతిని పైకి తీయటానికి మామూలు పరికరాలు లేవు. దాన్ని పైకి తీసే ఉపాయం ఏమి తోచక అందరు బిక్క మొహాలతో ఆ నూతిలోకి చూస్తూ ఆలోచిస్తున్నారు.

నేను తీసి ఇస్తాను:

ఆ సమయంలో ద్రుపదునివల్ల అవమానంతో కృంగి పోతున్న ద్రోణుడు ఆ ప్రదేశానికి చేరుకున్నాడు. రాజ కుమారుల్ని చూసి వీళ్లతో మాట్లాడుతూ జరిగిన సంగతి తెలిసికొన్నాడు. గౌతముని దగ్గర శస్త్రాస్త్రవిద్యలు నేర్చు కొన్న భరతవంశజులకు ఈ చిన్న బంతిని పైకి తీసే ఉపాయం తోచకపోవటం ఆశ్చర్యంగా ఉన్నదంటూ దానిని తను తీసి యిస్తానన్నాడు. వారంతా పెల్లుబికిన కుతూహలంతో చూస్తూ ఉండగా ద్రోణుడు మొదట బాణంతో ఆ బంతిని గుచ్చాడు. తరువాత బాణంపై బాణంవేసి పైదాకా బాణాలను తెచ్చి బంతిని పైకితీసి రాకుమారులకిచ్చాడు. ఈ బుద్ధి

చాతుర్యాన్ని విలువిద్యలో నేర్పును గమనిస్తున్న రాకుమారుల ఆశ్చర్యానికి మేరలేదు.వాళ్ళు వెంటనే ద్రోణుని తీసికెళ్ళి తాతగారైన భీష్మాచార్యులకుచూపి జరిగినవిషయం అంతా ఎంతో సంతోషంతో చెప్పారు.

ఏమి చేయదలచాడు?

భీష్ముడు చాలకాలాన్నుంచి తన మనుమలకు ఉన్నత విద్యను నేర్పటానికి తగిన గురువు కోసం ఆలోచిస్తున్నాడు. ద్రోణుడు తేజస్వి, అపరిమితమైన బలంకలవాడు. పల్లగా సన్నగా ఉన్నాడు. మంచిగుణాలతో ప్రకాశిస్తున్నాడు. ఇలాంటి ద్రోణుని తన ఎదుట చూస్తూ అతని శరసామర్థ్యం మనుమలనుంచి విన్న భీష్మునికి అపరిమితమైన ఆనందం కలిగింది. వెంటనే గౌరవించి, స్వామీ! మీరు ఎక్కడ నుంచి వస్తున్నారు? ఎక్కడ ఉండాలనుకొన్నారు? అని అడిగాడు భీష్ముడు.

వెతకబోయిన తీగ:

ఆ మాటలకు ద్రోణుడు "ఆచార్యా! నా తండ్రి భరద్వాజుడు. అగ్నివేశమహాముని ఆశ్రమంలో బ్రహ్మచర్య

నిష్ఠతో వేదాధ్యయనం చేసి, ధనుర్వేదాన్ని అభ్యసించాను. ఆ కాలంలోనే పాంచాలరాజైన పృషతుని కుమారుడు ద్రుపదుడు నాకు సహపాఠి. గౌతమి అయిన కృపిని తండ్రి కోరిక ప్రకారం వివాహంచేసుకొన్నాను. మహాతేజస్వి అశ్వత్థామ అనే వీడు నా కుమారుడు. నేను దరిద్రుణ్ణి అయినప్పటికీ రాజుల దగ్గరికిపోయి దానం తీసికోవటం ఇష్టం లేకుండా కాలం గడుపుతున్నాను. కానీ నా కుమారుడు చిన్న వాడు కావటంతో, రాకుమారులు అందరు పాలు త్రాగటం చూసి తనకు కూడా పాలు కావాలని ఏడ్చాడు. అప్పుడు నేను నా బాల్యస్నేహితుడైన ద్రుపదుణ్ణి తలచుకొని, గురుకులాన్నుంచి అతను రాజ్యాధికారాన్ని స్వీకరించటానికి వెడుతూ తన దగ్గరికి రావలసిందిగా చెప్పిన విషయం జ్ఞాపకం చేసుకొని నా దారిద్ర్యాన్ని తీరుస్తాడనే ఆశతో అతని దగ్గరికి వెళ్ళాను. కాని ద్రుపదుడు రాజ్యమదంతో ఈసడింపుగా మాట్లాడి, బీదవాడవైన నీకు సకలభోగాలతో తులతూగుతుండే రాజులకు స్నేహం అసంభవమని చెప్పి వెళ్ళిపొమ్మన్నాడు. ఆ అవమానం భరించలేక, చేసే పని లేక ఈ విధంగా ఈ రాజ్యానికి వచ్చాను" అని తన చరిత్రను

సంపూర్ణంగా విన్నవించాడు. ఈ ఉదంతాన్ని విన్న భీష్మునికి ఎంతో సంతోషం కలిగింది. వెతకబోయిన తీగె కాళ్ళకు తగిలినట్లుగా అతడు భావించాడు. వెంటనే దృఢ బాహుడైన ద్రోణుని తగిన విధంగా పూజించి ధనాదుల్ని దానం చేసి అపరిమిత సంతోషభరితుణ్ణి చేశాడు.

తరువాత భీష్ముడు పాండవకౌరవ రాకుమారుల నందర్ని ద్రోణునికి అప్పగించి, వాళ్ళందరికి విలువిద్యలన్నీ నేర్పవలసిందిగా కోరాడు. అందుకు ద్రోణుడు అంగీకరించి కౌరవులకు పాండవులకు విలువిద్యను నేర్పాడు. అప్పటి నుంచి ద్రోణుడు ద్రోణాచార్యులుగా పిలవబడ్డాడు.

నా కోరిక తీర్చగల వారెవరు?

అస్త్ర విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత ఒక రోజు ద్రోణాచార్యులు రాకుమారులనందర్ని చూచి మీలో నా కోరిక తీర్చగలవారెవరని ప్రశ్నించాడు. ధృతరాష్ట్ర నందనులు ఒకరి మొగం ఒకరు చూసుకొని ఏమీ పలుక లేదు. అప్పుడు పాండునందనుడైన అర్జునుడు తాను గురువు గారి కోర్కె తీర్చగలనని జవాబు చెప్పాడు. అందుకు

గురువు చాల సంతోషించి అతణ్ణి ప్రీతితో కౌగలించుకొని విలు విద్య నేర్పడం ప్రారంభించాడు. కేవలం కౌరవులే గాక తక్కిన రాకుమారులు గూడా వచ్చి ఆయన దగ్గర విలువిద్యను అభ్యసిస్తూ ఉండేవారు. అప్పటినుంచి సూతపుత్రుడైన రాధేయుడు అర్జునుని అస్త్రవిద్యాకౌశలానికి అసూయ పడుతూ దుర్యోధనునిపై పక్షపాతాన్ని పెంచుకొన్నాడు.

పోటిలేని విలుకాడు:

ఎడతెరిపి లేని అస్త్రశస్త్ర విద్యాభ్యాసంలో అర్జునుడు నేర్పరి అయినాడు. విద్యాకౌశలంతో పాటు గురు భక్తితో ద్రోణాచార్యుల్ని మెప్పించాడు. అర్జునుని తెలివి తేటలను గ్రహించిన ద్రోణునికి, అతనిపై వాత్సల్యం పెరి గింది. ఈ విషయాన్నంతా గ్రహించిన అశ్వత్థామకు అర్జునుడిపై అసూయ కలిగింది. అర్జునునికి చీకట్లో భోజనం ఎప్పుడూ పెట్టవద్దని అతడు వంటవాడిని ఆజ్ఞాపించాడు. కాని ఒకప్పుడు అర్జునుడు భోజనం చేస్తుండగా పెనుగాలి వీచి దీపం ఆరిపోయింది. ఆ చీకటిని లెక్కచేయక అర్జునుడు భోజనం చేస్తూ ఆలోచించాడు. 'అభ్యాసవశంవల్ల కదా

చీకట్లో కూడా భోజనం చేయటానికి వీలయింది. కనుక ఏ పని అయినా అభ్యాసంతో ఎప్పుడయినా చేయవచ్చు' నని అందువల్ల అర్జునుడు అర్ధరాత్రి గూడ ధనుర్విద్యాభ్యాసం మొదలు పెట్టాడు. ఒకనాటి రాత్రి అల్లెత్రాటి శబ్దం విన్న ఆచార్యుడు నిద్ర మేల్కొని ఇతని దగ్గరికి వచ్చి చూసి అతని విద్యాసక్తికి మెచ్చి ధనుర్ధరులందరిలో సాటిలేని వాణ్ణిగా చేస్తానని వాగ్దానం చేశాడు. అది మొదలు అతనికి ద్వంద్వ యుద్ధం, సంకీర్ణయుద్ధం, రథయుద్ధం, భూమిపై యుద్ధం, అశ్వయుద్ధం, వారణయుద్ధం అనే చతురంగబలాలతో కూడిన యుద్ధప్రక్రియ అనేక విధాలైన వ్యూహాదులు వాటి ఛేదనోపాయాలు అస్త్రప్రయోగరహస్యాలు మొదలైన మెలుకువలన్నిటిని ఒంటిగా నేర్పాడు.

గురువుకు బదులు అతని బొమ్మ

ఈ విధంగా అనేకరకాలైన గదాదిఆయుధాల్లో కురు కుమారులకందరికి శిక్షణయిస్తున్న ద్రోణాచార్యుల కీర్తి నలుదిశల వ్యాపించింది. ఆచార్యుని కీర్తిప్రతిష్ఠలు విని హిరణ్యధన్వుడనే ఎఱుకలరాజు కొడుకు ద్రోణుని దగ్గరకు



CHAYA



లవ్యుడు తన శరీరం, తన ధనం, తన పరిజనం, యీ మూడింటిలో ఆచార్యులకు ఏవి ఇష్టమో కోరుకోమన్నాడు. ద్రోణుడు కొంచెం ఆలోచించి ఏకలవ్యుణ్ణి అతని కుడిచేతి బొటనవ్రేలు మాత్రం తమకు గురుదక్షిణగా కోరగా ఏక లవ్యుడు సందేహించకుండా బొటనవ్రేలిని కోసి ఇచ్చాడు. దాన్ని గ్రహించిన ద్రోణుడు అర్జునునితో హస్తినాపురాన్ని చేరుకున్నాడు. దీనితో ఏకలవ్యుడి ధనుర్విద్యాభ్యాసం ముగి సింది. అర్జునుడి మనస్సులోని వ్యథ మాయమయ్యింది.

ఇంకేమీ కనబడటం లేదు:

శస్త్రాస్త్రవిద్యలను నేర్పుతున్న కుంభసంభవుడు ఒకనాడు రాకుమారుల పాండిత్యాన్ని పరీక్షించాలని అనుకు న్నాడు. అందుకు గాను ఒక చెట్టుకొమ్మపైన బంగారు వన్నె గల కృత్రిమమైన పక్షిని ఉంచి రాకుమారులనందరిని పిలిచి, తన అభిప్రాయాన్ని చెబుతూ వంటరిగా ఒక్కొక్కరిని పరీక్షిస్తానని అన్నాడు. అందుకు వారందరు అంగీకరించారు. అప్పుడు ద్రోణుడు ప్రథమంగా ధర్మరాజుని పిలిచి రాజా! ఆ వృక్షశాఖాగ్రాన ఉన్న పక్షిని చూశావా? అని అడిగాడు.

చూశాను అని ధర్మరాజు చెప్పాడు. వెనువెంటనే నన్ను మీ తమ్ముళ్ళి అందరినీ చూశావా అన్నాడు. ధర్మజుడు ఈ ప్రశ్నకు కూడా 'చూశాను' అని జవాబు చెప్పాడు. ఆచార్యుడు వెంటనే నీ చూపు చెదిరి పోయింది. నీకు ఏకాగ్రత లేదు కనుక నీవు ఆ పక్షిని కొట్టలేవు అని చెప్పి ధర్మజుని పంపివేశాడు. ఈ విధంగానే తక్కిన దుర్యోధనాదులైన కురునందనుల్ని, భీమాదులైన పాండవుల్ని వివిధదేశాల నుంచి వచ్చిన ఇతర రాకుమారుల్ని అడిగి వారికి ఏకాగ్రత లేదనే విషయాన్ని నిరూపించి పంపివేశాడు. చివరకు అర్జునుణ్ణి పిలిచి యీ విధంగానే అతనిని గూడ ప్రశ్నించాడు. అందుకు అర్జునుడు నరక వలసిన ఆ పక్షిశిరస్సు తప్ప తనకు మరేమీ కనపడటం లేదని జవాబు చెప్పాడు. గురువు ఎంతో సంతోషించి అర్జునుణ్ణి ఆ పక్షిశిరస్సును కొట్టమన్నాడు. వెంటనే అర్జునుడి బాణంతో ఆ కృత్రిమ పక్షిశిరస్సు క్రిందపడింది. అర్జునుని కౌశలానికి ద్రోణాచార్యులు చాలా సంతోషించి అతనికి అనేకమైన అస్త్రాలను ప్రసాదించాడు.

ఇతడే తగినవాడు:

ఈసంఘటన తరువాత ఒకనాడు ద్రోణుడు రాకుమారుల నందర్నీ తీసికొని గంగానదికి స్నానానికి వెళ్ళాడు. అక్కడ నీళ్ళలో తదేకనిష్ఠతో ధ్యానంలోనున్న ద్రోణుని తొడను ఒక పెద్ద మొసలిపట్టుకుంది. ఇది పైకి స్పష్టంగా కనపడటం లేదు. ద్రోణుడు దానిని విడిపించుకోవటానికి సమర్థుడైనప్పటికీ, శిష్యులను ఆ మహాగ్రాహాన్ని చంపమన్నాడు. అది స్పష్టంగా కనబడనికారణంవల్ల దుర్యోధనాదులందరు తమ అశక్తతను వెల్లడించారు. చివరకు అర్జునుడు మాత్రం అందుకు అంగీకరించి ఐదు బాణాలు వేసి ఆ మొసల్ని చంపి ఆచార్యుల్ని రక్షించాడు. ఈ సంఘటనతో ద్రోణునికి అమితమైన ఆనందం కలిగి ద్రుపదునిపై తనకు గల కసి తీర్చుకోవటానికి అర్జునుడే తగిన సాధనం అని నిశ్చయించాడు.

కుమారుల విద్యాప్రదర్శనం:

కొంతకాలం తరువాత రాకుమారుల అస్త్రవిద్యా కౌశల ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. దీన్ని చూడటానికి అనేక నగరాలనుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.

ఆస్థానంలోని వారంతా తమ తమ ఆసనాలను అలంక రించారు. అప్పుడు రంగ మధ్యంలో నిల్చున్న రాకుమారు లందరు ఆచార్యుని అనుజ్ఞతో తమ తమ విద్యల్లో తాము గడించిన కౌశలాన్ని చూపుతున్నారు. ఆ సమయంలో భీమదుర్యోధనులిద్దరు తమ గదాయుద్ధ నైపుణ్యాన్ని ప్రద ర్శించటానికి సంసిద్ధులయ్యారు. ఈప్రదర్శనలో వారిద్దరిలో ఒకళ్ళపై ఇంకొకళ్ళకు గల క్రోధం ఎక్కువై ద్వేషాగ్ని ప్రజ్వరిల్లింది. దీన్ని చూసిన ద్రోణుడు తన కుమారుడైన అశ్వత్థామను పంపి వారిరువురి ప్రదర్శనాన్ని ఆపి అర్జునుని అస్త్రవిద్యాకౌశల ప్రదర్శనానికి అనుమతించాడు.

అర్జునునిపై కర్ణుని సవాలు:

నరుడు ఆచార్యుని అనుమతితో తాను నేర్చుకొన్న అనేక విధాలైన అస్త్రవిద్యారహస్యాల్ని ప్రదర్శించాడు. ఆ సమయంలో రంగమధ్యంలోకి కర్ణుడు ప్రవేశించి తనకు గూడ ఈవిద్యలన్నీ తెలుసునని చెప్పి ద్రోణుని అనుజ్ఞతో వాటిని ప్రదర్శించి ఈర్ష్యాకులుడై అర్జునుని సవాలు చేశాడు. పార్థుడు ఆచార్యుని అనుమతితో కర్ణునితో ద్వంద్వయుద్ధానికి

ఉపక్రమించాడు. ఆ యుద్ధం అతిభీకరంగా జరగటంతో కృపాచార్యులు వారి నడుమకు వచ్చి అసములమధ్య యుద్ధం శాస్త్రవిరుద్ధం. అర్జునుడు రాకుమారుడు కనుక నీ అభిజాత్యాన్ని చెప్పమని అడిగాడు. అందుకు కర్ణుడు సిగ్గుతో తలవంచుకున్నాడు. ఈ సంఘటనను పూర్తిగా అవగాహన చేసికొన్న దుర్యోధనుడు వెంటనే కర్ణుని అంగరాజ్యానికి రాజుగా అభిషేకంచేశాడు.

ద్రుపదుని పట్టి తీసుకురండి:

అస్త్రవిద్యాప్రదర్శనానంతరం ఒకనాటి ప్రొద్దున సమయోచితకృత్యాలు తీర్చిన తరువాత ద్రోణుడు తన శిష్యులందర్ని పిలిచి తనకు గురుదక్షిణ నివ్వవలసిందిగా కోరాడు. అందుకు రాకుమారులందరు వారికి నమస్కరించి 'మీ అభీష్టాన్ని చెప్పవలసిందని' అడిగారు. అందుకు సమాధానంగా ద్రోణుడు 'ఐశ్వర్యమదోన్మత్తుడైన ద్రుపదుణ్ణి పట్టి తీసుకురండి. నాకిది అభీష్టమైన గురుదక్షిణ' అని చెప్పాడు. అందుకు రాకుమారులందరు అంగీకరించి, అమితోత్సాహంతో పాంచాలదేశంపై యుద్ధానికి బయలుదేరారు. కౌరవు

లందరు ముందు పయనమై తమ తమ రథాలమీద ద్రుపద రాజోన్ముఖులయ్యారు. వారి వెనుక ద్రోణునితో కూడి పాండవులు పయనం సాగించారు. దారిలో అర్జునుడు ఆచార్యునితో "స్వామీ! కౌరవులంతా అమితోత్సాహంతో ద్రుపదుని పట్టుకోటానికి ముందు పోయారు. ఇది కేవలం వారి గర్వసూచకం. ద్రుపదుడు వీరిచేత పట్టుబడేటంతటి దుర్బలుడు కాడని, మీ సహపాఠి అని పాపం వీరికి తెలియదు. కనుక వీరు అశక్తులై తిరిగి వచ్చిన తరువాత నేను రంగం లోకి దిగి మీ కోర్కె నెరవేరుస్తాను" అని చెప్పాడు. అందుకు గురువు అంగీకరించాడు.

మేమెవరమో గుర్తొచ్చిందా!

అనుకున్న ప్రకారంగా కౌరవులు పాంచాలదేశాన్ని ముట్టడించి యుద్ధాన్ని ప్రారంభించారు. శక్తికొద్దీ ఘోర మైన యుద్ధం జరిగింది. అందులో ద్రుపదుని శస్త్రాస్త్రాలకు తట్టుకోలేక కౌరవులు పారిపోయి వెనక్కు వచ్చారు. దీన్నంతా పరికిస్తున్న అర్జునుడు ద్రోణ, ధర్మజుల అనుమతితో భీమ, నకుల, సహదేవులు వెంటరాగా సంరంభంతో ద్రుపదుని

సైన్యంలోకి చొచ్చుకున్నాడు. ఇద్దరికి ఘోరమైన యుద్ధం జరిగింది. వీరి బాణసంతతితో రణరంగమంతా చీకట్లు కమ్మాయి. అర్జునుడు ద్రుపదుడు పరస్పరం ద్వంద్వయుద్ధం లోకి దిగారు. ఈ యుద్ధంలో అర్జునుని ధనుస్సు భగ్నం అయ్యేటట్లుగా పాంచాలుడు శరప్రయోగం చేశాడు. అప్పుడు పార్థుడు విజృంభించి కత్తి పట్టుకొని ద్రుపదుని పైకి ఉరికి ద్రుపదుని పట్టుకొని తన రథానికి కట్టి ఆచార్యుల దగ్గరికి తెచ్చి అప్పగించాడు. అప్పుడు ద్రోణుడు చాలా సంతోషించి ద్రుపదునితో "ఎవరయ్యా! మీరు .... ఆహా! ద్రుపదమహారాజులా! ఈవిధంగా బేల పోయినారేమి! ఇప్పటికైనా రాజ్యాధికారగర్వం మదినుంచి తొలిగిందా! మేమెవరిమో గుర్తొచ్చిందా?" అని ఎగతాళిగా మాట్లాడి అతణ్ణి వదిలేశాడు.

విచిత్రమైన గురుదక్షిణ:

ద్రుపదునికి పాంచాలరాజ్యంలో సగభాగం మాత్రమే ఇచ్చి తక్కిన సగాన్ని తన స్వాధీనంలో పెట్టుకొని అహిచ్ఛత్రం నుంచి పాలించాడు. ఈవిధంగా అర్జునుడి ద్వారా తనకోర్కె నెరవేర్చుకొన్న ద్రోణుడు అర్జునుని యుద్ధకౌశలానికి,

శక్తిసామర్థ్యాలకు ఎంతో ఆనందించి ఒకనాడు అతనికి బ్రహ్మ శిరస్సనే దివ్యబాణాన్నుపదేశించి అతనితో పార్థా! ఈ అస్త్రాన్ని 'అగస్తి' అనే దివ్యముని పూర్వం అగ్నివేశుడనే మహామునికి ఇచ్చాడు. వారు నాకు ప్రసాదించారు. నీవు తేజోవంతుడవు కాబట్టి నేను నీకు ఇస్తున్నాను. దీనిని మానవుల మీద, అల్పతేజస్కులమీద ప్రయోగించకు. అంత అవసరమైతే నిన్ను బాధించే మానవులమీద మాత్రం ప్రయోగించు అని చెప్పి ఈ అస్త్రోపదేశానికి గాను, అర్జునుని దగ్గరి నుంచి గురుదక్షిణగా తనను ఎదిరించి యుద్ధం చేయునని వాగ్దానం చేయించుకొన్నాడు.

మా కంటే ఎక్కువ ప్రేమ ఉన్నదా?

ద్రౌపదిని వివాహం చేసుకొన్న తరువాత పాండవులు ద్రుపదుని దగ్గర సకలైశ్వర్యాలు అనుభవించటం దుర్యోధనాదులకు కష్టం కలిగించింది. వారు పాండవుల ఉన్నతిని యిప్పుడుగూడ సహించలేకపోయారు. అందుకని వారు యీ విషయం ధృతరాష్ట్రునితో చెప్పి దుర్పదుణ్ణి, పాండవులను విడదీసే ఉపాయం ఆలోచిస్తున్నారు. ఆ సందర్భంలో

కర్ణుడు పాంచాలుభను యుద్ధంలో పరాజితుల్ని చేస్తే అన్ని సమస్యలు తీరుతాయని సలహా యిచ్చాడు. ఇందుకు ధృతరాష్ట్రుడు ఒప్పుకోక వృద్ధులైన భీష్మాదులతో సంప్రదించమన్నాడు. అప్పుడు దుర్యోధనుడు సభ ఏర్పాటు చేయగా ఆ సభలో భీష్ముడు దుర్యోధనుని ఆలోచన సరిఅయింది కాదని పాండవులతో సఖ్యంగా ఉండవలసిందిగా అతనికి హితబోధ చేశాడు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ద్రోణాచార్యులు గూడా రాజరాజుకు పాండవులతో స్నేహంగా ఉండటమే మంచిదని బోధించాడు. అప్పుడు కర్ణుడు శత్రువులతో స్నేహంగా వుండమనటం రాజనీతికి విరుద్ధమని చెబుతూ ద్రోణుని అధిక్షేపించి, పూర్వం వితంతువనే మగధ రాజు అతని మంత్రిచే ఏ విధంగా మోసగించబడి రాజ్యం పోగొట్టుకున్నదీ చెప్పి, ఈ మంత్రుల మాటలు పాటించ దగ్గవి కావని చెప్పాడు. అందుకు ద్రోణుడు కోపించి కర్ణుని మాటలకు అర్థం లేదు. తమకంటే కర్ణునికి దుర్యోధనునిపై ప్రేమాతిశయాలు లేవని విపులంగా చెప్పాడు. ఈ విధంగా వీరిద్దరికి వాగ్వాదం జరుగుతున్న సందర్భంలో వీరుభయుల్ని వారించి విదురుడు ధృతరాష్ట్రునకు నీతివాక్యాలు ఉపదేశించాడు. అంతటితో పాండవుల్ని హస్తినాపురానికి తీసికొని రావటానికి ధృతరాష్ట్రుడు విదురుని ఆదేశించాడు.

దుర్యోధనుని నింద:

గోగ్రహణ ప్రేరితమైన యుద్ధసందర్భంలో గాండీవ జ్యాఘోష, శంఖనాదం విన్న ద్రోణాచార్యులు విరాట పక్షంలో వస్తున్నది అజేయుడైన అర్జునుడు కనుక అనవసర ప్రలాపాలు ఆపి, సైన్యాన్ని సరిగా అమర్చవలసిన అవసరం ఉంది అని చెబుతూ తమ పక్షంలో అనేకమైన అపశకునాలు కనబడుతున్నాయి, గెలవడం అనుమానంగా ఉంది అని చెప్పాడు. అందుకే దుర్యోధనునికి కోపం వచ్చి తనముందు అర్జునుడొక లెఖ్ఖగాదు. సైన్యాన్ని సరిగా అమర్చుకొంటే శత్రువులకు భయపడవలసిన అవసరం లేదు. అప్పుడు ధర్మరాజు కూడ తమని ఎదిరించలేడని చెబుతూ, ద్రోణాచార్యులు అర్జునుణ్ణి ఎదిరించటం కష్టమని తనఎదుట చెప్పటం హాస్యాస్పదం; ఈ విషయాన్ని విన్నవారు ఎవరైనా నవ్వుతారు అని చెప్పి, శత్రువుని పెద్దచేసి తమదగ్గర పొగడటం మంచిదికాదు. పొగడటం కేవలం వందిమాగధ వృత్తి. ఆచార్యులబోటివారు యుద్ధసమయంలో నీతిశాస్త్రం ప్రచారం చేయటం ఉచితంకాదు అని అధిక్షేపించాడు.

తన తండ్రిని పరుషవాక్యాలు పలికినందుకు అశ్వత్థామ రాజరాజుపై కోపించి అతని మూర్ఖత్వాన్ని నిందించాడు.

అర్జునుని నమస్కారబాణాలు:

సైన్యం సన్నద్ధమైంది. కురువీరులు సిద్ధంగా ఉన్నారు. రణరంగంలోకి ప్రవేశిస్తున్న అర్జునుణ్ణి చూసి అంతకు ముందు, వారు అనుభవించిన కష్టాలను తలచుకొని కొంచెం ఖిన్నుడైనప్పటికీ, అతని తేజాన్ని పరికించి ఆనందించాడు ద్రోణుడు. అర్జునుడు పెద్దలపట్ల తన భక్తి గౌరవాల్ని వెలిబుచ్చాడు. ద్రోణాచార్యుల పాదాలముందు నిలిచేటట్లుగా రెండుబాణాలు వేశాడు. ఈ విధంగా తనకు నమస్కారం చేయటం కుశలప్రశ్నలను అడగటం గ్రహించిన ద్రోణాచార్యులు బాగా సంతోషించాడు. ఈ విషయాన్ని గమనిస్తున్న భీష్మ కృపులు సవ్యసాచి భక్తిశ్రద్ధలను మెచ్చుకొన్నారు.

ద్రోణార్జునయుద్ధం:

యుద్ధారంభానికి ముందు అర్జునుడు కురుసైన్యంలోని పెద్దలందరిని ఉత్తరునకు తెలియజేశాడు. అప్పుడు తను

ద్రోణాచార్యులతో యుద్ధం చేయననికూడ చెప్పాడు. కానీ రణరంగంలో ఆచార్యులతోటి యుద్ధం తప్పింది కాదు. వీరిరువురకు ఘోరమైన యుద్ధం జరిగింది. ఉభయులు అస్త్రవిద్యాకౌశలాన్ని ఆశ్చర్యం కలిగేటట్లుగా చూపించారు. ద్రోణాచార్యులు అర్జునుని ధనుర్విద్యాకౌశలాన్ని లోలోపల వేనోళ్ళ కొనియాడాడు. చివరకు అర్జునుడు, కుంభసంభవుని రథాన్ని అశ్వాల్ని కూల్చివేశాడు. అంతటితో వారి ఉభయుల మధ్య యుద్ధం ముగిసినా అశ్వత్థామతో యుద్ధం చేయటం అర్జునుడికి తప్పలేదు.

కురుపాండవయుద్ధం:

భారతయుద్ధానికి సన్నద్ధుడౌతూ దుర్యోధనుడు గాంగేయుని అనుమతితో ద్రోణాదుల్ని పదకొండుమందిని తన పదకొండు అక్షౌహిణులకు సేనాధిపతుల్నిగా నియమించాడు. భీష్ముణ్ణి సర్వసైన్యాధిపతిగా చేశాడు. ఈ సందర్భంలోనే భీష్ముడు కౌరవసేనలో గల నాయకుల శక్తి సామర్థ్యాలను పేర్కొంటూ ద్రోణాచార్యులను అతిరథుడని పేర్కొన్నాడు. ఈతడు శత్రువులకు భయంకలిగించేవాడు.

ఇరువైపుల వారికి ఇతడు గురువు. ద్రోణునికి తెలియని వ్యూహాలు లేవు. అమోఘమైన దివ్యబాణాలు ఈతని వశంలో వుంటాయి.

భీష్ముని రెండవనాటి యుద్ధంలో ధృష్టద్యుమ్నుడు ద్రోణాచార్యులతో యుద్ధానికి పూనుకున్నాడు. వీరిరువురి మధ్య భయంకరమైన యుద్ధం జరిగింది. ఒండొరుల శస్త్రాల్ని ఒకరొకరు వమ్ము చేసికొన్న కొద్దీ పౌరుషం పెరిగింది. ఆ స్థితిలో గురువు ధృష్టద్యుమ్నుని రథాశ్వాల్ని సూతుడిని చంపాడు. ఈ సమయంలో ధృష్టద్యుమ్నునికి భీముడు సహాయంగా వచ్చాడు. మళ్ళీ వీరుభయులకు ఘోరమైన యుద్ధం జరిగింది. భీముడు కళింగపతిని ఎదుర్కొనే సమయంలో ధృష్టద్యుమ్నునికి ధర్మరాజు అండగా నిలిచాడు. తొమ్మిదవనాటి యుద్ధంలో ద్రోణాచార్యులతో అర్జునుడు యుద్ధం చేస్తాడు. ఈ యుద్ధంలో కృప శల్య బాహ్లీకుల్ను,అర్జునుణ్ణి ఎదుర్కొంటారు. భీష్ముని పదవనాటి యుద్ధంలో ద్రోణుడు అశ్వత్థామను భీష్మునికి సహాయంగా పంపిస్తాడు.

సర్వ సేనాధిపతిపట్టం:

భీష్ముని పతనానంతరం కర్ణుడు అతని దగ్గరకు పోయి భీష్ముని గొప్పతనాన్ని గుర్తు తెచ్చుకొని చాలసేపు చింతించాడు. అతని అనుమతితో రణరంగానికి బయలు దేరాడు. భీష్ముని తరువాత సకల సైన్యాధిపత్యాన్ని ఎవ రికివ్వాలా అని దుర్యోధనుడు ఆలోచిస్తున్నాడు. కర్ణుడు దుర్యో ధనుడు కలిసికొన్నారు. అప్పుడు కర్ణుడు దుర్యోధనునితో నీసైన్యంలో ప్రతి ఒక్కడు సర్వసైన్యాధిపత్యానికి అర్హుడే; కాని ఎవరు ఆ పదవిని అలంకరిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదో అట్టి వ్యక్తి ఆ పదవికి అర్హుడని చెప్పి యీ పదవికి ద్రోణాచార్యులు సమర్థుడని చెప్పాడు.అందుకు దుర్యోధనుడు అంగీకరించి ద్రోణునిదగ్గరకు వెళ్లి అతని అనుమతితో అతనిని సర్వసైన్యాధిపతిగా అభిషేకిస్తాడు. అందుకు సంతో షించిన కుంభసంభవుడు దుర్యోధనుని తనకు కావలసిన వరమేదైనా కోరుకోమన్నాడు. అప్పుడారాజరాజు కర్ణ దుశ్శాసనాదులతో సంప్రదించి ధర్మసుతుని ప్రాణాలతో పట్టి యివ్వమన్నాడు.

మళ్లా అరణ్యానికి పంపిస్తాను:

ఈ కోరికలో గూఢార్థం దాగిఉన్నదని శంకించిన ద్రోణుడు పాండవుల్ని ఓడించి వారికి అర్ధ రాజ్యం యిస్తావా అని ప్రశ్నించాడు. అందుకు బదులుగా దుర్యోధనుడు, అతని అభిప్రాయం అదికాదని, మళ్ళీ జూదంలో ధర్మజుని ఓడించి, తిరిగి అరణ్యాలకు పంపటం తన అభిప్రాయమని చెప్పాడు. ఈదుష్టాలోచనకు బాధపడ్డ కుంభసంభవుడు, అర్జునుడు ధర్మజునికి ప్రక్కన లేకుండా వున్నా ధర్మజుడు పారిపోకుండా వున్నా, అతనిని పట్టి యిస్తానని వాగ్దానం చేశాడు.

ధర్మరాజు పట్టుబడ్డాడు:

మొదటిరోజున ద్రోణాచార్యులు శకటవ్యూహాన్ని పన్నాడు. దీనికి బదులుగా పాండవులు క్రౌంచవ్యూహాన్ని పన్నారు. యుద్ధకోవిదుడైన ద్రోణుడు పాండవసైన్యాన్ని నేలమట్టం చేశాడు. అప్పుడు ధర్మరాజు కౌరవసైన్యాన్ని చెల్లాచెదరు చేయటం మొదలు పెట్టాడు. ఇదే సమయమని ద్రోణుడు, ధర్మజుని పట్టుకోటానికి ప్రయత్నించాడు. ధర్మజుడు పట్టుబడ్డాడని హాహాకారాలు చెలరేగాయి. ఆ సమ

యంలో ఎక్కడనుంచో అర్జునుడు పరుగున వచ్చి గురువుని ఎదుర్కొని కౌరవసైన్యాన్ని చెల్లాచెదరు చేశాడు.

ఎలాగైనా పట్టుకుంటాను:

రెండవనాడు అర్జునుని దూరంగా తీసికొనిపోయి ధర్మజుని నుంచి వేరుచేయాలని ద్రోణుడు రాజరాజునకు సలహా యిచ్చాడు. అందుకు గాను అర్జుననితో యుద్ధం చేయటానికి దుర్యోధనుడు సంశప్తకులను పురికొల్పాడు. కాని అర్జునుడు ధర్మజునికి రక్షణ ఏర్పాటు చేసి సంశప్తకుల తోటి యుద్ధానికి వెళ్ళాడు. ఈ రెండవరోజు కౌరవులు గరుడవ్యూహాన్ని పాండవులు మండలార్ధ వ్యూహాన్ని పన్నారు. ఘోరమైన యుద్ధం జరిగింది. పాండవులు ఓడి పోతున్నారని దుర్యోధనుడు సంతోషించాడు. భగదత్తుడు తన ఏనుగుని ఎక్కి పాండవసైన్యాన్ని సంహరిస్తున్నాడు. ఆ సమయంలో అర్జునుడు సంశప్తకులను ఓడించి, ధర్మజునికి అండగా వచ్చి భగదత్తుని వధించాడు. ఇంతటితో కౌరవ సైన్యం కొంత భయపడ్డది. ఇప్పుడు పాండవసైన్యం విజృం భించి ద్రోణుని ఎదుర్కొన్నది. కాని ద్రోణుని ముందు, వారు

ఆగలేరు. ద్రోణుని ప్రతిజ్ఞ నెరవేరకుండానే ఆనాటి యుద్ధం ముగిసింది. శిబిరాలకు వెళ్ళేటప్పుడు దుర్యోధనుడు గురువుకు అతని ప్రతిజ్ఞను జ్ఞాపకం చేశాడు. ఎట్లైనా మరునాడు ధర్మజుని పట్టుకుంటానని గురువు చెప్పాడు.

ద్రోణుని పద్మవ్యూహం:

మూడవనాటి యుద్ధంలో ఆచార్య ద్రోణుడు పద్మ వ్యూహాన్ని పన్నాడు. ఈ వ్యూహాన్ని ఛేదించటం అర్జునుడికి తప్ప వేరెవరికి తెలియదు. చిన్నవాడైన అభిమన్యునికి లోపలికి పోవటం మాత్రమే తెలుసు కాని బయటకు వచ్చే పద్ధతి తెలియదు. అర్జునుడు అభిమన్యుని వ్యూహంలోకి దారి చేయమని చెప్పి ఆ తర్వాత అతని వెంట తామంతా లోనికి ప్రవేశిస్తామని చెప్పాడు.

సైంధవుని సంహరిస్తాను:

అభిమన్యుడు వ్యూహాన్ని ప్రవేశించాడు. తక్కిన పాండవులు ప్రవేశిస్తుండగా సైంధవుడు అడ్డుపడ్డాడు. అందుకే అభిమన్యుడు ఒంటరిగా పోరాడి అలసిపోయాడు. ద్రోణుని

సూచన ప్రకారం కర్ణుడు అభిమన్యుని విల్లు విరిచాడు. మహా రథులందఱు ఒంటరియైన అభిమన్యుణ్ణి చుట్టుముట్టారు. అప్పుడు అభిమన్యుడు దుశ్శాసనుని కుమారునితో గదా యుద్ధం చేస్తూ మరణించాడు. ఈ విషయాన్ని విన్న అర్జునుడు కుమారుని మరణానికి దుఃఖించి దీనికి కారకుడైన సింధురాజును మరునాడు సూర్యాస్తమయం లోపల సంహరిస్తానని ప్రతిజ్ఞచేశాడు. ఈ ప్రతిజ్ఞకు భయపడ్డ సైంధవునికి కుంభసంభవుడు, కర్ణుడు మొదలైనవారు ధైర్యం చెప్పారు.

చక్రవ్యూహంలో సైంధవుడు:

నాల్గవనాటి యుద్ధంలో ద్రోణుడు తెల్లని కవచాన్ని దానికి తగిన ఉష్ణీషాన్ని ధరించి కోపంతో ధనుస్సుని ఎక్కు పెడుతూ మహోగ్రుడై కన్పించాడు. ఆనాడు మహావ్యూహ మనే చక్రవ్యూహాన్ని పన్నాడు. ఈ వ్యూహంలో గర్భ వ్యూహంగా పద్మవ్యూహాన్ని పన్ని భూరిశ్రవుడు, అశ్వత్థామ మొదలైనవారు సింధురాజును కాపాడేట్లుగా నియోగించాడు.

ప్రదక్షిణం చేసి వ్యూహంలో ప్రవేశించు:

అర్జునుడు ధర్మజుని రక్షించటానికి సాత్యకిని నియోగించి రణోన్ముఖుడయ్యాడు. అప్పుడు ద్రోణాచార్యులు

నన్ను జయించకుండా ఏ విధంగా వెళ్ళగలవు? అని అర్జునునితో నవ్వుతూ అన్నాడు. దీనిలోని అంతరార్థం తెలిసి కొన్న కృష్ణుడు, అర్జునునితో నీవు ఈతనితో యుద్ధం చేస్తుంటే ఈ రోజంతా వృథా అవుతుంది. కనుక ఇతనికి ప్రదక్షిణం చేసి వ్యూహంలోకి ప్రవేశించు! అని సలహా చెప్పాడు. ఆ ప్రకారంగానే అర్జునుడు ఆచరించాడు. కౌరవ సైన్యాన్ని చిందరవందర చేసి యోధుల్ని ఎంతమందినో చంపాడు.

సూర్యుడికి చక్రం అడ్డు:

ఒంటరిగా వ్యూహాన్ని ప్రవేశించిన తమ్ముని విషయంలో దిగులుపడ్డ ధర్మరాజు సాత్యకిని అతనికి తోడుగా పంపాడు. మరికొంత సేపటికి భీముని పంపాడు. వీరు ముగ్గురు యుద్ధనైపుణ్యాన్ని చూపుతూ సింధురాజు దగ్గరికి సాగిపోయారు. వీళ్లను అడ్డగించటానికి రారాజు అర్జునాదుల వైపు పరిగెత్తాడు. సాత్యకిని చంపటానికి భూరిశ్రవుడు తనచేతిని ఎత్తగా దాన్ని అర్జునుడు కృష్ణ ప్రేరితుడై ఖండించాడు. సాత్వకి భూరిశ్రవుని శిరస్సు ఖండించాడు.

అప్పటికి చాలపొద్దు గడిచింది. సైంధవుడు హతుడుకాలేదు. అతనిని చేరకుండా కౌరవులు పాండవుల్ని అడ్డగిస్తున్నారు. అప్పుడు ఒక ఉపాయం పన్ని కృష్ణుడు తన చక్రం సూర్యునికి అడ్డంపెట్టి కృత్రిమంగా చీకటిని కల్పించాడు. ఈ చీకటిని చూసి సంతోషించి ధైర్యంగా సైంధవుడు తల బైటికి పెట్టాడు. కృష్ణుడు సంజ్ఞ చేయగా అర్జునుడు వెంటనే సైంధవుని తల నరికాడు.

తెల్లవార్లూ యుద్ధం:

తరువాత సంధ్యాకాలం అయినప్పటికి యిరుపక్షాలు యుద్ధాన్ని ఆపలేదు. దివిటీలు పెట్టి యుద్ధాన్ని సాగించారు. సైనికులు బాగా అలసి వుండటం గమనించిన పార్థుడు విరామం ప్రకటించి చంద్రోదయం అయిన తరువాత యుద్ధం చేయవచ్చన్నాడు. అందుకు అందరు అంగీకరించారు. ఆ విధంగానే ఆనాడు తెల్లవార్లు యుద్ధం జరిగింది. ఆనాడు ఘటోత్కచుడు కర్ణుని శక్తితో మరణించాడు.


CHAYA

ప్రయోగించి ద్రోణుడు చాలమంది వీరుల శిరస్సుల్ని ఖండించాడు. విరటుడు, ద్రుపదుడు ఆతని అస్త్రాలతో మరణించారు. ఆచార్యుల యుద్ధవిజృంభణానికి ఎవరూ ఆగలేక పోయారు. ఎదిరించి యుద్ధంలో అతన్ని జయించటం కష్టమని ఏదైనా మాయోపాయంతోనే అతన్ని జయించాలని కృష్ణుడు సలహా యిచ్చాడు. ఆ సలహానుసరించి ద్రోణుని కుమారుడైన అశ్వత్థామ హతుడయ్యాడని ధర్మజుని చెప్పమన్నారు. ఇందుకు ధర్మరాజు ఒప్పుకోకపోతే బలవంతంగా ఒప్పించాడు. అప్పుడు ధర్మరాజు ఆచార్యుల సాన్నిధ్యంలో "అశ్వత్థామా హతః" అని బిగ్గరగాను "కుంజరః" అని నెమ్మదిగాను అన్నాడు. బిగ్గరగా పల్కిన మాటలు విన్న ద్రోణుడు తన కుమారుడు మరణించాడని ఖిన్నుడై అస్త్రసన్యాసం చేసి కర్ణ, కృప, సుయోధనాదుల్ని పిలిచి,తెలివిగా యుద్ధం చేయమని సలహా యిచ్చి తన రథంపై యోగనిష్ఠతో కూర్చున్నాడు. ఆసమయంలో అర్జునాదులు వారించినా వినకుండా ధృష్టద్యుమ్నుడు ద్రోణుని శిరస్సు తన ఖడ్గంతో ఖండించాడు. అందుకు కోపించి అశ్వత్థామ నారాయణాస్త్రం

ప్రయోగించగా కృష్ణునిసలహా ప్రకారం పాండవులు అస్త్రాల్ని విసర్జించి దానికి మ్రొక్కి ప్రాణాల్ని కాపాడుకొన్నారు.

వ్యక్తిత్వం:

ఈ విధంగా ప్రఖ్యాతిపొందిన భారతవీరుల్లో ఒకడైన ద్రోణాచార్యులు, సకలాస్త్రప్రవీణుడై భీష్మాదులనుంచి ప్రశంసల్ని పొందాడు. పరశురామునికి తగిన శిష్యుడని పించుకున్నాడు. తన శిష్యుడికి మర్మం లేకుండా విద్యలన్నీ నేర్పాడు. బ్రాహ్మణుడైనా "ఇదం బ్రాహ్మమిదం క్షాత్రం" అని నిరూపించి అజేయుడనిపించుకొని శాశ్వతుడయ్యాడు.